PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

ఆదివారం 05-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 211 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

### అప్పుడు వారు నాలుగు

## పెళ్లిళ్లు చేసుకోలేరు:

### సివిల్‌కోడ్‌పై అమిత్‌షా



అస్సాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాజపా అగ్ర నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. గోల్‌పాడా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కీలక వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి ద్వారా అడ్డుకునే వీలు ఉంటుందన్నారు."ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ, అస్సాం ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు. మోదీ నాయకత్వంలో ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు అయ్యారు" అని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. పేజి 2లో ▶

# పౌరులే దేవుళ్లు

- పాలనా మంత్రం: ప్రభుత్వానికి 'పౌరులే దేవుళ్లు' (నాగరిక్ దేవో భవ) అనేది ప్రధాన సూత్రమని మోదీ స్పష్టం చేశారు.
- సేవల ఆధునికీకరణ: మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ సేవలను నిరంతరం ఆధునికీకరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.
- సివిల్ సర్వెంట్ల పాత్ర: దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ ఉద్యోగులు (సివిల్ సర్వెంట్లు) ప్రజలనే కేంద్రంగా చేసుకుని సేవలు అందించాలని కోరారు.



పేజి 2లో ▶

దిల్లీ: తమ ప్రభుత్వం 'పౌరులే దేవుళ్లు' (నాగరిక్ దేవో భవ) అనే ప్రధానమైన పాలనా మంత్రంతో పని చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా భారత్ దూసుకెళ్తోందని, ఈ తరుణంలో ప్రజలకు అందించే సేవలను ఎప్పటికప్పుడు ఆధునికీకరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే పౌరులే కేంద్రంగా ప్రజా సర్వీసులను తమ సర్కారు విస్తరిస్తోందన్నారు. గురువారం దిల్లీలో 'కర్మయోగి సాధనా వారోత్సవం-2026' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు యావత్ దేశంలోని అన్ని స్థాయుల సివిల్ సర్వెంట్లు పౌర కేంద్రక ప్రజా సర్వీసులనే అందిస్తున్నారని తెలిపారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పని సామర్థ్యాన్ని పెంచేందుకు కర్మయోగి సాధనా వారోత్సవం దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సర్వీసులను మరింత మెరుగ్గా మార్చడానికి, ప్రజలకు ఉపయోగకరంగా మల్చడానికి నిత్యం తమ ప్రభుత్వం శ్రమిస్తోందని వెల్లడించారు.

### శత్రువుకు చిక్కని

## 'తారాగిరి'..

### నేవీలోకి మరో యుద్ధనౌక




భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేజి 2లో ▶

### టెక్స్‌టైల్‌రంగంలో

# తెలంగాణ అగ్రగామి

**ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్**

తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు,

2లో ▶



### తవణంపల్లి మండలంలో

## దారుణ ఘటన

**యువకుడిని హత్యచేసి చెరువుల పడేసిన దుండగులు**



చిత్తూరు, చిత్తూరు జిల్లాలోని తవణంపల్లి మండలంలో దారుణ ఘటన వెలుగుచూసింది. మొదలపల్లి గ్రామానికి చెందిన లవ కుమార్ (28) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని సమీప చెరువులో పడేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల సమాచారం ప్రకారం.. లవకుమార్ గత కొంత కాలంగా అమర్ రాజా కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అతడిని హతమార్చి, మృతదేహాన్ని సమీపంలోని చెరువులో పడేశారు. చెరువులో మృతదేహం తేలడాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పాత కక్షల వల్ల ఈ హత్య జరిగిందా? లేక మరేదైనా కారణం ఉందా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### తెలంగాణలో ఏం చేశారని..

### కేరళలో రేవంత్ ప్రచారం: కిషన్‌రెడ్డి



2లో ▶

## టీఆర్ఎస్..

### ఆ పేరు ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చు: కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు.



2లో ▶

## వాళ్ల ఓట్లు కావాలి గానీ..

### సంక్షేమం పట్టించుకోరా?: హరీశ్‌రావు



2లో ▶

ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.

## పల్నాడు ఘటన..

### పల్లాకు వివరణ ఇచ్చిన అరవిందబాబు



2లో..

## తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు వర్షాలు



2లో..

## మాచర్ల అత్యాచార ఘటన..

### అదనపు ఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు

- దర్యాప్తు పర్యవేక్షణ: ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న ఉన్నతాధికారులు, అదనపు ఎస్పీ స్థాయి అధికారితో విచారణకు ఆదేశించారు.
- నిందితుడి గుర్తింపు: సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అనుమానితుడిని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.
- ముమ్మర గాలింపు: నిందితుడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. క్లూస్ టీమ్ ఘటనాస్థలం నుండి కీలక సాక్ష్యాలను సేకరించింది.



2లో..

# సంపాదకీయం

## సాధించుకున్నదంతా సవరణతో పోయింది..!



పార్లమెంట్ గతవారంలో అమలులోకి తెచ్చిన ట్రాన్స్‌జెండర్ హక్కుల సంరక్షణ (సవరణ) చట్టం, గత దశాబ్దకాలంలో ట్రాన్స్ ప్రజల జీవితాల్లో వచ్చిన పరిమిత ప్రగతిని కూడా వెనక్కి నెట్టేదిగా ఉన్నది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీని కానీ, తామే ఏర్పాటు చేసిన జాతీయ ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కౌన్సిల్‌ను కానీ, సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన న్యాయమూర్తుల అడ్వైజరీ కమిటీని కానీ సంప్రదించకుండా, ఒక్క ట్రాన్స్ ప్రతినిధి కూడా లేని భారత పార్లమెంట్ 2019లో తానే చేసిన చట్టంలో ఎవరూ అడగని సవరణలను తెచ్చింది.

అసలు ఆ చట్టమే కొంత లోపభూయిష్ఠం అనుకుంటే, ఇప్పటి సవరణలు 2014లో సుప్రీంకోర్టు ఇచ్చిన నల్సా తీర్పులోని ప్రధాన మార్గదర్శకాలను నీరుగార్చేలా ఉన్నాయి. వీటిలో అత్యంత ప్రధానమైన మార్గదర్శకం-- తమ జెండర్‌ను నిర్ణయించుకునే పూర్తి అధికారం వ్యక్తులకు మాత్రమే ఉండాలనీ, ఒకరి జెండర్‌ను నిర్ణయించే అధికారం ఏ డాక్టర్లకూ మెడికల్ బోర్డులూ లేదా ఏ ప్రభుత్వ కమిటీలకూ ఉండదనీ చెబుతోంది. ప్రస్తుత చట్ట మార్పులు దీనికి పూర్తి విరుద్ధంగా అటువంటి 'పరీక్షలు చేసే అధికారాన్ని' మెడికల్ బోర్డులకు కట్టబెట్టాయి.

ఉన్నత న్యాయస్థానం నల్సా తీర్పు ద్వారా వ్యక్తులందరికీ ('ట్రాన్స్' వ్యక్తులకు మాత్రమే కాదు) జెండర్‌ను నిర్ణయించుకునే అధికారాన్ని ఇచ్చింది. అంటే పుట్టుకతో ఆపాదించిన మగ, ఆడ అనే జెండర్‌ను కాకుండా తాము గుర్తించుకున్న జెండర్‌లో బతకాలనుకునే వ్యక్తులు, ఇతర జెండర్ వ్యక్తులుగా మారటమే కాకుండా ఈ రెండింటి అవతల, నాన్ బైనరీగా కూడా ఉండొచ్చు. పుట్టుకతో ఆపాదించే మగతనాన్ని వద్దనుకుని తమ లోపలి ఆడతనాన్ని స్వంతం చేసుకునే వ్యక్తి తనను తాను స్త్రీగా, ట్రాన్స్ మహిళగా, లేదా హిజ్రా, కిన్నెర, జోగ్తా... అనే వివిధ రకాలుగా పిలుచుకుంటారనీ; పుట్టుకతో ఆపాదించే ఆడతనాన్ని కాకుండా తమలోని పురుషత్వాన్ని గుర్తించుకుని దానితో బతకాలనుకునే ట్రాన్స్ పురుషులు కూడా ఉన్నారనీ, మూడో జెండర్‌గా కొంతమంది మాత్రమే తమను తాము గుర్తించుకుంటారన్న అవగాహన నుంచి వచ్చిన మార్గదర్శక సూత్రమిది. శరీరపరంగా ఆడ/మగ రెండు వర్గాల్లో ఇమడని శరీర లక్షణాలు ఉండే ఇంటర్ సెక్స్ వ్యక్తులు కూడా తమ శరీరాలపై పూర్తి హక్కులు కలిగి, తమ జెండర్‌ను నిర్ణయించుకునే హక్కును ఈ తీర్పు ప్రకారం పొందారు.

ఇదంతా వైద్యశాస్త్రం, లేదా జీవశాస్త్రజ్ఞులు ఇచ్చిన జ్ఞానం కాదు. అణగారిన ఇతర సమూహాల లాగే, ఆయా ట్రాన్స్ సమూహాలు తమ గురించి తాము ఉత్పన్నం చేసుకున్న జ్ఞానం. గత కొన్ని దశాబ్దాలలో ప్రపంచవ్యాప్తంగా ఈ సమూహాలే వైద్యులను, సైకాలజిస్టులను, పోలీసులను, బ్యూరోక్రాట్లను, మేధావులను, రచయితలను సమాజాన్ని మొత్తం చైతన్యవంతం చేసుకుంటూ వస్తున్నాయి.

వలస పాలనకు ముందు పురుషుల మధ్య సమ లైంగికతకు, స్త్రీ--పురుష చట్రంలో ఇమడని వ్యక్తులకు భారతీయ సమాజంలో, సంస్కృతిలో, రాచరిక వ్యవస్థలో చోటు ఉంది. బ్రిటిషు విక్టోరియన్ సంప్రదాయ భావజాలం ప్రభావంతో బ్రిటిష్ సమాజంతో పాటు, బ్రిటిష్ సామ్రాజ్యం ఉన్న అన్ని చోట్లా పితృస్వామ్య జెండర్ వ్యవస్థలో ఇమడని వ్యక్తులను, సమూహాలను అనుమానితులుగా, నేరస్థులుగా పరిగణించే చట్టాలు వచ్చాయి. వాటిలో మొదటిది సమలైంగికత్వాన్ని నేరం చేసిన సెక్షన్ 377. ఈ చట్టాల అమలులో వైద్యులు, వారి జ్ఞానం, వారు తయారు చేసిన పరీక్షలు కీలక పాత్ర పోషించాయి. 1990ల తర్వాత వచ్చిన హిజ్రా, ట్రాన్స్, ఇతర క్వీర్ ఉద్యమాలు తమ పట్ల తమ కుటుంబాలు, విద్యా సంస్థలు, ఆఫీసులు, తోటి సమాజం చూపించే తీవ్ర వివక్ష, చేసే లైంగిక హింస గురించి వివరంగా చెప్పాయి. 'సాధారణ' మనుషులు తేలిగ్గా అసాధారణమైన క్రూరత్వాన్ని తమ మీద చూపించటానికి ఒక ప్రధాన కారణం 'తమ ఉనికినే నేరమయం చేసిన వలసవాద చట్టాలేనని, వాటిని తొలగించి అందరిలా పౌరులుగా పరిగణించని భారత ప్రభుత్వమే'నని తేటతెల్లం చేశాయి. తమకు ఆపాదించిన ఆడ, మగ జెండర్‌లను తిరస్కరించే వారికి కూడా రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు వర్తిస్తాయని 2014లో ఉన్నత న్యాయస్థానం తీర్పు చెప్పి, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఆరు దశాబ్దాలకు వారికి పౌరసత్వాన్ని ప్రసాదించింది. తమిళనాడు, కేరళ, ఒరిస్సాతో పాటు అనేక రాష్ట్రాల్లో ట్రాన్స్‌జెండర్ సంక్షేమ బోర్డులు స్త్రీలు, బలహీన వర్గాల కోసం ఉండే కొన్ని సంక్షేమ పథకాల పరిధిలో ట్రాన్స్ సమూహాల వ్యక్తులకు కూడా కొంత అవకాశం కల్పించాయి. కానీ ఇవి తెలంగాణతో సహా అత్యధిక రాష్ట్రాల్లో అత్యంత పరిమితులతో కొద్ది మందికి మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. ఇప్పటికీ ట్రాన్స్ సమూహాల్లో అత్యధికులు జీవన పోరాటంలో చిక్కుకుని, సమాజం అంచుల్లో బ్రతుకుతూ, ఏ రకంగానూ ప్రభుత్వ సహాయాన్ని అర్థించరు. వ్యక్తులకు తమ జెండర్‌ను నిర్ణయించుకునే అధికారం ఉంటుందని, లింగ, జెండర్ అస్తిత్వం శరీర అవయవాల నుంచి వచ్చేది కాదని సుప్రీంకోర్టు 2014లో ఒప్పుకున్న సత్యాన్ని పక్కకు తోసి, ఈ 2026 చట్ట సవరణలు ట్రాన్స్ జెండర్ల అస్తిత్వాన్ని, ఇంటర్ సెక్స్ శరీరాలతో ముడేసి, జెండర్, లింగపరమైన సోయి లేని శాస్త్ర జ్ఞానంతో పనిచేసే మెడికల్ టెస్టులకు అనుసంధానించి మనల్ని కొన్ని దశాబ్దాల వెనక్కు తీసుకెళ్తున్నాయి. 'నిజమైన' టాన్స్ వ్యక్తులను, 'మోసపూరిత' ట్రాన్స్ వ్యక్తుల నుంచి, సుప్రీంకోర్టు గతంలో వద్దన్న పరీక్షల ద్వారా, వేరు చేసే అధికారం ఈ మెడికల్ బోర్డులకు ఇచ్చింది. ఒక దశాబ్దానికి పైగా పోరాడుతున్న ట్రాన్స్ మగవాళ్ల ఉనికినే గుర్తించలేదు. ఆడ, మగ అస్తిత్వాల్లో ఇమడని వాళ్ళనూ గుర్తించలేదు. అసలు మేమే మీ జెండర్‌ను నిర్ణయిస్తామంటోంది. ట్రాన్స్ వ్యక్తులను కుటుంబం హింసించినా సరే, అక్కడే ఉండాలని, బయటికొచ్చి వేరే ట్రాన్స్ సమూహాల సహాయం తీసుకుంటే, అలా సహాయం చేసిన వారికి కఠిన శిక్ష వేసే ప్రకరణను పెట్టింది. ఈ శిక్షలు ట్రాన్స్ వ్యక్తులపై లైంగిక దాడి చేస్తే వేసే రెండేళ్లకంటే చాలా ఎక్కువ. 19వ శతాబ్దపు వలస చట్టాల లాగా ట్రాన్స్ ప్రజల ఉనికినే నేరమయం చేసే చట్టమిది. ట్రాన్స్ ప్రజలు పెద్దగా ప్రభుత్వ సంక్షేమంపై ఆధారపడి బ్రతకట్లేదు. 2019 నుంచి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన వార్షిక బడ్జెట్‌లో అయిదు నుంచి పది శాతం మాత్రమే ఖర్చు చేసిందని పార్లమెంట్ సభ్యులు క్రిందటి వారం చర్చలో ఎత్తి చూపారు. చదువున్నా ఉద్యోగాలు, పనుల్లోకి రానివ్వరు కాబట్టి అనేకమందికి భిక్షాటనపై, సెక్స్ వర్క్‌పై ఆధారపడక తప్పట్లేదు. అయితే, 2014 తీర్పు తర్వాత వచ్చిన చిన్న వెసులుబాటుతో కొంతమంది ఉద్యోగాల్లోకి ప్రవేశించారు. తెలంగాణలో మెట్రోలోనూ, ట్రాఫిక్ కానిస్టేబుళ్లుగానూ ఉన్నారు. కొంతమంది సొంత వ్యాపారాలు చేసుకుంటున్నారు. ట్రాన్స్ మహిళలు, ట్రాన్స్ పురుషులు తమ కంటూ కొన్ని సంస్థలు ఏర్పాటు చేసుకున్నారు. ముందు తరాల వాళ్ళు, యువతరం వారిని చదువు పూర్తి చేసుకొమ్మని చెబుతున్నారు. గ్రేస్ బానో ప్రచురణ సంస్థ ప్రారంభిస్తే, తమిళనాడులో నర్తకి నటరాజ్ పద్మశ్రీ పొందారు.

ట్రాన్స్ కళాకారిణి రేవతిని ప్రభుత్వమే పిల్లల స్కూళ్లల్లో జెండర్ గురించి చైతన్యపరచమని అడిగింది. గత పదేళ్లలో కార్పొరేట్ సంస్థల్లో కొంత కదలిక వచ్చింది. ట్రాన్స్ జెండర్ కార్డు ద్వారా గుర్తింపు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కొంత వైద్య సహాయం లభిస్తోంది. కొందరయినా సరే, ట్రాన్స్ వ్యక్తుల తల్లిదండ్రులు, స్పీకర్,

## వాళ్ల ఓట్లు కావాలి గానీ..

మొదటిపేజీ తరువాయి

నారాయణపేట: ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని తిమ్మారెడ్డి పల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

## టీఆర్ఎస్.. ఆ పేరు ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చు: కవిత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

తలకు మించిన భారంగా ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు

రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు 30 నుంచి 40 శాతం ఫీజులు పెంచడం మధ్య తరగతి తల్లితండ్రులకు తలకు మించిన భారంగా మారుతోందని కవిత అన్నారు. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.

## తెలంగాణలో ఏం చేశారని.. కేరళలో రేవంత్ ప్రచారం: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేరళ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై తప్పుడు ఆరోపణలు చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిలో ఎన్ని నెరవేర్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం చేశారని, కేరళలో రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ చేసిన తరహాలోనే రేవంత్‌రెడ్డి కూడా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీసీలకు మేం అన్యాయం చేశామని అంటున్నారు.. బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసగించింది కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు కేరళలో గొప్పలు పలుకుతున్న రేవంత్.. భవిష్యత్‌లో తెలంగాణలోనూ అదే తరహా మాటలు చెప్పే ప్రమాదముందని అన్నారు.

## టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

మొదటిపేజీ తరువాయి

వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంని అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

## గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు



### ఎక్స్ వేదికగా స్వాగతించిన సీఎం రేవంత్

హైదరాబాద్, తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ -1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. వారికి మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ

## శత్రువుకు చిక్కని 'తారాగిరి'..

మొదటిపేజీ తరువాయి

స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌక ను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.

ఐఎన్ఎస్ తారాగిరి విశేషాలివే..

149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.

ఇందులో నిశ్శబ్ద ఫిరంగుల (స్టెల్త్ ఫ్రిగేట్)తో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి.

యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.

## పౌరులే దేవుళ్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఇటీవల మేఘాలయలో తలెత్తిన ఉద్రిక్తతలను ప్రస్తావించారు. చొరబాటుదారులు అక్కడి ఆదివాసీ మహిళలను వివాహం చేసుకోవడం ద్వారా రాజకీయ పలుకుబడిని సంపాదించడానికి ప్రయత్నించారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే.. అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. "అస్సాంలో మాకు మరో ఐదేళ్ల సమయం ఇవ్వండి. రాష్ట్రానికి చొరబాటుదారుల నుంచి విముక్తి కల్పించేలా చర్యలు తీసుకుంటాం. అస్సాంలో యూసీసీని అమలు చేస్తాం. దాంతో చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు" అని వెల్లడించారు.

## తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు వర్షాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్ల?ల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## పల్నాడు ఘటన..

### పల్లాకు వివరణ ఇచ్చిన అరవిందబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: పల్నాడు ఎస్పీ కార్యాలయంలో లీగల్ అడ్వైజర్ నియామక ఘటనపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను కలిసి నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు వివరణ ఇచ్చారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా అలా చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని పల్లా శ్రీనివాస్.. అరవిందబాబుకు తెలిపారు. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే ఇలాంటి చర్యలను పార్టీ ఉపేక్షించదని సీఎం మాటగా స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ.. ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడితో మాట్లాడి సమన్వయం చేసుకోవాలే తప్ప ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని సీఎం మాటగా పల్లా తేల్చి చెప్పారు.

## మాచర్ల అత్యాచార ఘటన..

### అదనపు ఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి

పల్నాడు: మాచర్ల అత్యాచార ఘటనలో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో అనుమానితుడిని గుర్తించారు. ఘటనాస్థలంలో క్లూస్ టీమ్ సాక్ష్యాలు సేకరించింది. నిందితుడిని పట్టుకునేందుకు అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ కేసును అత్యంత కీలకంగా తీసుకున్న పోలీసు ఉన్నతాధికారులు.. అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారితో కేసు విచారణ చేయాలని ఆదేశించారు. గురువారం మాచర్లలో ఒంటరిగా ఉంటున్న మహిళ కాళ్లూచేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గుడు.. ఆమెపై అత్యంత పాశవికంగా ప్రవర్తించిన సంగతి తెలిసిందే.

**అసలేం జరిగిందంటే..**

సత్తెనపల్లికి చెందిన మహిళ (32) ఉద్యోగ రీత్యా మాచర్లలో ఒంటరిగా ఉంటున్నారు. భర్తకు దూరంగా ఉంటున్న ఆమె తన అక్క కుమారుడిని దత్తత తీసుకున్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా సత్తెనపల్లికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా గుర్తుతెలియని వ్యక్తి తలుపుకొట్టాడు. ఆమె తలుపు తీయగానే ఇంట్లోకి ప్రవేశించిన ఆ అగంతుకుడు.. కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం దుస్తుల్లేకుండా చేసి, కాళ్లూచేతులు కట్టేసి, అమానుషంగా గాయపరిచి పరారయ్యాడు.

## సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

### నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి

### బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్

హైదరాబాద్,:తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. సర్వీస్ ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం ?3 నుంచి ?100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరగ్గా, ఇప్పుడు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి ఉదయం 6 నుంచి రాత్రి 9 వరకు తవ్వకాలు, 24 గంటల రవాణా అనుమతించినప్పటికీ ఆదాయం రెట్టింపు కాలేదని మన్నె క్రిశాంక్ తెలిపారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం సాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుందనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా

# భారతదేశంలో ఎంబీబీఎస్ తర్వాత కెరీర్ అవకాశాలు: ఒక విశ్లేషణ

మేకార్తి దినపత్రిక



భారతదేశంలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత వైద్యులకు ఉన్న ఉజ్వల భవిష్యత్తు మరియు వివిధ ఉద్యోగ అవకాశాల గురించి సమగ్రమైన వ్యాసం ఇక్కడ ఉంది:భారతదేశంలో ఎంబీబీఎస్ తర్వాత కెరీర్ అవకాశాలు: భారతదేశంలో వైద్య వృత్తి అనేది కేవలం ఒక ఉద్యోగం మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత మరియు అత్యంత గౌరవప్రదమైన సేవ. ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత ఒక వైద్యుడి ముందు అనేక మార్గాలు తెరుచుకుంటాయి. దేశంలో పెరుగుతున్న జనాభా మరియు ఆరోగ్య అవసరాల దృష్ట్యా, నిపుణులైన వైద్యులకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. 1. క్లినికల్ ప్రాక్టీస్ మరియు ప్రభుత్వ ఉద్యోగాలు ఎంబీబీఎస్ పట్టా పొందిన వెంటనే మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ చేయించుకుని నేరుగా ప్రాక్టీస్ ప్రారంభించవచ్చు.ప్రభుత్వ సేవలు : రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (మరియు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లుగా చేరవచ్చు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో పరీక్ష ద్వారా రైల్వేలు, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు మరియు మునిసిపల్ కార్పొరేషన్లలో గెజిటెడ్ హోదాలో ఉద్యోగాలు పొందవచ్చు.రక్షణ దళాలు: భారత సైన్యం, నౌకాదళం లేదా వాయుసేనలో డాక్టర్‌గా చేరడం అత్యంత గౌరవప్రదమైన విషయం. ఇక్కడ కెప్టెన్ హోదాలో వృత్తిని ప్రారంభించవచ్చు.2. ఉన్నత విద్య మరియు స్పెషలైజేషన్ ప్రస్తుత కాలంలో ఎంబీబీఎస్ తర్వాత స్పెషలైజేషన్ చేయడం అనేది ఒక కీలకమైన మలుపు. నీట్ పీజీ లేదా వంటి ప్రవేశ పరీక్షల ద్వారా జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, కార్డియాలజీ, గైనకాలజీ లేదా జనరల్ సర్జరీ వంటి విభాగాల్లో పీజీ చేయవచ్చు. స్పెషలిస్ట్ డాక్టర్లకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో అధిక వేతనంతో కూడిన అవకాశాలు ఉంటాయి.సూపర్ స్పెషాలిటీ: పీజీ తర్వాత వంటి సూపర్ స్పెషాలిటీ కోర్సులు చేయడం ద్వారా ఆయా విభాగాల్లో అత్యున్నత స్థాయి నిపుణులుగా ఎదగవచ్చు.3. ప్రైవేట్ మరియు కార్పొరేట్ రంగం ప్రైవేట్ రంగంలో అవకాశాలు అపారంగా ఉన్నాయి.కార్పొరేట్ ఆసుపత్రులు: అపోలో, యశోద వంటి పెద్ద ఆసుపత్రులలో జూనియర్ రెసిడెంట్ లేదా అత్యవసర విభాగం డాక్టర్‌గా చేరవచ్చు.సొంత ప్రాక్టీస్: అనుభవం గడించిన తర్వాత సొంతంగా క్లినిక్ లేదా నర్సింగ్ హోమ్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా స్వయం ఉపాధి పొందవచ్చు.4. వైద్యేతర మరియు మేనేజ్మెంట్ మార్గాలు వైద్య సేవలతో పాటు నిర్వహణపై ఆసక్తి ఉన్నవారికి ఇవి సరైన మార్గాలు:హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ : ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతలను చేపట్టడానికి మాస్టర్స్ ఇన్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ చేయవచ్చు.పబ్లిక్ హెల్త్ : ప్రపంచ ఆరోగ్య సంస్థ లేదా ప్రభుత్వ ఆరోగ్య పథకాల్లో పాలసీ మేకర్స్‌గా పనిచేయవచ్చు.హెల్త్ ఇన్సూరెన్స్: బీమా రంగంలో మెడికల్ అడ్వైజర్లుగా మరియు క్లెయిమ్స్ సెటిల్మెంట్ ఆఫీసర్లుగా డాక్టర్లకు మంచి డిమాండ్ ఉంది.5. పరిశోధన మరియు బోధన టీచింగ్: ప్రభుత్వ మరియు ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో ట్యూటర్లుగా లేదా అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా చేరి భవిష్యత్ వైద్యులను తీర్చిదిద్దవచ్చు.క్లినికల్ రీసెర్చ్: కొత్త మందుల తయారీ మరియు వ్యాధులపై పరిశోధన చేసే ఫార్మాస్యూటికల్ కంపెనీలలో రీసెర్చ్ సైంటిస్టులుగా స్థిరపడవచ్చు.ముగింపుభారతదేశంలో ఎంబీబీఎస్ తర్వాత "ఉద్యోగం లేదు" అనే పరిస్థితి దాదాపుగా ఉండదు. క్లినికల్ ప్రాక్టీస్, ప్రభుత్వ సేవలు, పరిశోధన లేదా ఉన్నత చదువులు – ఇలా ఏ మార్గాన్ని ఎంచుకున్నా వైద్యులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. నిరంతర అభ్యాసం, రోగుల పట్ల సానుభూతి మరియు వృత్తి పట్ల నిబద్ధత ఉంటే ఈ రంగంలో అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చు.

# ఘనంగా హిందూ సమ్మేళనం పాట ఆవిష్కరణ.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఈ నేల 20న చేర్యాల మండల కేంద్రంలోని కళ్యాణి గార్డెన్స్ లో జరగబోయే హిందూ సమ్మేళనం సభ కార్యక్రమం సందర్భంగా హిందూ దేవుళ్లను పూజిస్తూ రూపొందిన ' హిందూ సమ్మేళనం' పాట ఆవిష్కరణ కార్యక్రమం శనివారం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా ఆవిష్కరణ చేశారు.ఈ పాటను వేద పండితులు గౌరిభట్ల నాగరాజ్ శర్మ రచించిన హిందూ సమ్మేళనం పాట ఆవిష్కరణ కార్యక్రమానికి హిందూ సమ్మేళనం కమిటీ అధ్యక్షులు బాశెట్టి బుచ్చిరాములు ముఖ్యఅతిథిగా హాజరై పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బుచ్చి రాముడు మాట్లాడుతూ. ప్రజలు దైవాన్ని నమ్మినప్పుడే దైవం మనందరిని రక్షిస్తుందని అన్నారు.అనంతరం గౌరీభట్ల నాగరాజ్ శర్మ ను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు..ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "ప్రజా బాట" కార్యక్రమం

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 04 ముస్తాబాద్

రాజన్న సిరిసిల్లా జిల్లా ముస్తాబాద్ మండలంలోని తెర్లుమద్ది గ్రామంలో ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "ప్రజా బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ గారి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆపరేషన్ రాజన్న సిరిసిల్లా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. విద్యుత్ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆపరేషన్ అశోక్, శ్రీనివాసులు, ముస్తాబాద్ విష్ణు తేజ, శ్రీనివాస్, లైన్మెన్ రాంబాబు, అసిస్టెంట్ హెల్పర్ వెంగలిరెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య--స్వామి, మామిండ్ల కనకవ్వ--శ్రీనివాస్ మరియు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రైతులు తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చి, వెంటనే పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు కూడా



సమస్యలను నమోదు చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# విలువైన ఫోన్‌ను యజమానికి తిరిగి ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్న ఆరుట్ల లింగం.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 04సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

నేటి కాలంలో మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించారు ఒక వ్యక్తి. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని జమ్మిగడ్డ – కాప్రా, జి.ఆర్. రెడ్డి నగర్ మార్కెట్ క్రాసింగ్ వద్ద సుధాకర్ అనే వ్యక్తికి చెందిన సుమారు 60 వేల రూపాయల విలువైన స్మార్ట్‌ఫోన్ ప్రమాదవశాత్తు కింద పడిపోయింది.?రోడ్డుపై పడి ఉన్న ఆ ఫోన్‌ను గమనించిన ఓ వ్యక్తి (ఆరుట్ల లింగం), దాన్ని వెంటనే తీసుకున్నారు. ఫోన్ యజమాని ఆందోళన చెందుతాడని భావించి, ఆ ఫోన్‌కు కాల్ రాగానే వెంటనే స్పందించారు. ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తితో మాట్లాడి, అతడిని రప్పించి, ఎటువంటి తడబాటు లేకుండా సదరు ఫోన్‌ను యజమాని సుధాకర్‌కు అప్పగించారు.?పోగొట్టుకున్న ఫోన్‌ను తిరిగి పొందిన సుధాకర్, ఆరుట్ల లింగం కి కృతజ్ఞతలు తెలుపుతూ అతని నిజాయితీని ప్రశంసించారు. ఆపదలో ఉన్నప్పుడు ఆస్తి కంటే నిజాయితీ గొప్పదని నిరూపించిన ఈ ఘటన స్థానికులలో స్ఫూర్తిని నింపింది..

# చందుర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.ఐపీఎస్

మేకార్తి దినపత్రిక, ఏప్రిల్ 04 చందుర్తి మండల రిపోర్టర్

శనివారం రోజున చందుర్తి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోలింగ్



వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ (వూూ) వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై ప్రత్యేక దృష్టి సారించి రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా చెక్ పెట్టేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ రమేష్ సిబ్బంది ఉన్నారు.

# గురుజకుంట గ్రామంలో సంపూర్ణ మధ్య పానం నిషేధం.



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మండలం గుర్జకుంట గ్రామంలో సంపూర్ణ మద్యపానం నిషేధం పై గ్రామ పంచాయతీ తీర్మానం చెయ్యడం జరిగింది. అందులో భాగంగా గ్రామంలో చేర్యాల పోలీస్ శాఖ నుండి సీఐ రమేష్ నాయక్, ఎస్సై అపూర్వ రెడ్డి మరియు అబ్కారీ ఎస్సై వచ్చి మద్యపానం నిషేధం ఆశం మంచి నిర్ణయం అని మద్యం కారణంగా పేదరికం, కుటుంబ కలహాలు, యువత దారి తప్పడం వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, గుర్జకుంట గ్రామంలో స్వచ్ఛందంగా మద్యం విక్రయాలను నిషేధిస్తూ తీర్మానం చెయ్యడం మంచి నిర్ణయం అని చేర్యాల సిఐ రమేష్ నాయక్ అభినందనలు తెలిపారు అలాగే చట్టానికి విరుద్ధంగా ఎవ్వరు గ్రామాలల్లో బెల్టు షాపులు ఏర్పాటు చేసిన, కిరణం దుకాణాలలో మద్యం అమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించడం జరిగింది. సంపూర్ణ మద్యపానం నిషేధం పై మహిళ సంఘాలు, గ్రామ ప్రజలు మద్దతు తెలుపుతూ హర్షం వ్యక్తం చెయ్యడం జరిగింది.

# చేర్యాల పట్టణంలో ఘనంగా బాలమేళా కార్యక్రమం.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల పట్టణ కేంద్రంలో మున్సిపల్ , ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ మరియు రిలయన్స్ క్రై ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేర్యాల 12 అంగన్వాడి కేంద్రాలు కలిపి పిల్లలతో బాలమేళా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ వైస్ చైర్మన్ మేడిశెట్టి ఉమా కౌన్సిలర్లు ఒగ్గు వెంకటమ్మ, కమలాపురం గీతాంజలి ,కొమ్ము రాజేశ్వరి, వెలగల దుర్గయ్య ,పోతిగంటి ప్రసాదు ,షరీఫా బేగం, ఐసిడిఎస్ చేర్యాల సూపర్వైజర్ నాగమణి పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మూడు నుండి ఆరు సంవత్సరముల ప్రీస్కూల్ పిల్లలు అంగన్వాడీ కేంద్రంలో నేర్చుకున్న యాక్టివిటీస్ అన్ని తల్లిదండ్రుల ముందు వచ్చిన అతిథుల ముందు ప్రదర్శించడం జరిగింది. దీనిలో భాగంగా ఒక్కొక్క అంగన్వాడి సెంటర్ నుండి కథ ఆటలు, పాటలు, సృజనాత్మకత పూర్వ గణిత భావన లు పిల్లలు నేర్చుకున్నవన్నీ



అందరి ముందు ధైర్యంగా చేసి చూపించడం జరిగింది. ఇలా చేసి చూపించిన తర్వాత పిల్లల గురించి చైర్మన్ మాట్లాడుతూ ఆటపాటలతో కూడిన విద్య చాలా బాగుందని ఇలా పిల్లలు చేసి చూపించడం చాలా బాగుందని వారు చెప్పడం జరిగింది. వైస్ చైర్మన్ కౌన్సిలర్లు అందరూ అంగన్వాడీలో టీచర్లు చాలా బాగా పనిచేస్తున్నారని ఆయాలు కూడా చేస్తున్నారని పిల్లలు చాలా యాక్టివ్ గా ఉన్నారని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కత్తుల తిరుపతిరెడ్డి, ఆర్ ఎఫ్ ఫౌండేషన్ క్రై వాళ్లు,అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు గర్భవతులు బాలింతలు పాల్గొనడం అయినది..

# మెడికల్ షాపును ప్రారంభించిన జనగామ ఏఎంసి చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 04 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

జనగామ జిల్లా కేంద్రంలో జనగామ ఫార్మసీ అండ్ సర్జికల్ (మెడికల్ షాప్) ప్రారంభించిన జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్.అనంతరం నిర్వహకులు శ్రీధర్,కిరణ్ కుమార్, అమర్,రాజశేఖర్ ,మేఘన అతిధులకు శాల్వ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, 2 వార్డు కౌన్సిలర్ రామగాళ్ల విజయ్ కుమార్,27వ వార్డు కౌన్సిలర్ చెంచారపు కరుణాకర్ రెడ్డి, ప్రముఖులు రామాచారి,నరసింహ చారి, నాయకులు రఘు గౌడ్,రవి,రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు



# భారత రాజ్యాంగం పై విస్తరణ ఉపన్యాస కార్యక్రమం



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 4 గంభీరావుపేట మండల రిపోర్టర్

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం ప్రభాకర్ అధ్యక్షతన, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పాక ధర్మపురి ఆధ్వర్యంలో, డాక్టర్ ఎన్. హరిబాబు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ (అటనమస్) సిద్దిపేట వారు భారత రాజ్యాంగం, చారిత్రక నేపథ్యం రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు,ముఖ్య లక్షణాలు, భారతరాజ్యాంగ ప్రాధాన్యత పైన క్షుణ్ణంగా విస్తరణ ఉపన్యాసం ఇవ్వడం జరిగింది కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం గురించి క్షుణ్ణంగా వివరించిన అధ్యాపకుని అభినందిస్తూ విద్యార్థులు భారత రాజ్యాంగం పైన అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం అధ్యాపకుని శాలువాతో సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు, డబ్ల్యూ సి కోఆర్డినేటర్ వి. వాణి టి ఏ ఎస్ కె కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్ కుమార్, డాక్టర్.కేవీ బిక్షమయ్య, శ్రీనివాస్ మనోహర్, సుచరణ్, శంకర్ దీపికా,భార్గవి రమ్య, రవీందర్,తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం




మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్, మంద జయ ప్రకాష్ రెడ్డి.ఏప్రిల్ 04.

అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ ద్వారా అవసరార్థులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ16 వ డివిజన్ మల్కాపూర్ కార్పొరేటర్ కంతాల జగన్ రెడ్డి అన్నారు రేకుర్తికంటి ఆసుపత్రి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజరాజేశ్వరి కరీంనగర్ ద్వారా 16 వ డివిజన్ మల్కాపూర్ ఎస్సీ కాలనీలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు, రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ బొంతల ప్రభాకర్ 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 11 మందికి కంటి శస్త్ర చికిత్స అవసరం కాగా వారికి తొమ్మిదవ తేదీ రోజు రేకుర్తి కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ నిర్వహిస్తారు , ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండ కిషన్ రెడ్డి, సీనియర్ క్లబ్ మెంబర్ రాళ్ల బండి శంకర్ ప్రసాద్ రెడ్డి, సంధి మోహన్ రెడ్డి, బొంగోని పరుశురాం, ఎడబోయిన సంజీవరెడ్డి, దువ్వంతులమునిందర్ రెడ్డి పాల్గొన్నారు

# ఆదర్శ వివాహాల ను యువత ప్రోత్సహించాలి.

మేకార్తి దినపత్రిక కరీంనగర్ టౌన్ రిపోర్టర్,మంద జయ ప్రకాష్ రెడ్డి. ఏప్రిల్ 04.




నేటి యువత ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు కోరారు. ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సమితి సహకారంతో నేడు పద్మ నగర్ లోని ఇందిరాభవన్ లొ జరిగిన

కామ్రేడ్.విజేత - ప్రీతమ్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొయ్యడ సృజన్ కుమార్, న్యాలపట్ల రాజు, పైడిపల్లి రాజులు మాట్లాడుతూ సమాజంలో కంప్యూటర్ యుగం నడుస్తున్న వేళ ఆడంబరాలకు పోకుండా ఉద్యమంలో జరిగిన పోరాటాలలో వారు ఒక్కటై ఒకరిని ఒకరు అర్థం చేసుకుని ఆదర్శ వివాహం చేసుకొని ఎంతోమందికి స్ఫూర్తి దాయకమయ్యారని వారు తెలిపారు. ఇలాంటి ఆదర్శ వివాహాలను ప్రతి ఒక్కరు ప్రోత్సహించి అనవసరపు పెండ్లిల ఖర్చులను తగ్గించాలని రానున్న కాలంలో ఆదర్శ వివాహాలను ప్రోత్సహించి భవిష్యత్ తరాలకు వీరు బాటలు వేశారని తెలిపారు.

ఇలాంటి వివాహాలు జరగడం సంతోషించదగ్గ విషయమని యువత దీనిపై ఆలోచనలు చేయాలని వారు పేర్కొన్నారు.

# వైభవంగా రథోత్సవం.. రథోత్సవం పై కొలువుదీరిన సీతారామచంద్రస్వామి.

- భక్తులతో నిండిపోయిన గంభీరావుపేట
- స్వామి వారిని దర్శించుకున్న పలువురు సర్పంచులు.రాజకీయ నాయకులు



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 4 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతు న్నాయి. శనివారం రోజు స్వామివారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి రథోత్సవం కన్నుల పండగ సితార బజార్ వీధుల గుండా నిర్వహించారు.

భాజా భజంత్రీ లు మంగళ వాయిద్యాలు భక్తుల, రామనామ స్మరణతతో స్వామి వారిని ఊరేగింపులు జరుగుతున్నాయి, స్వామిని మొక్కుతే చాలు కోరికలు ఇట్టే తీరుతాయని కోరిన కోరికలు తీర్చే కోదండ రాముడు అని భక్తుల విశ్వాసం దేశంలో ఎక్కడ ఏ మూల ఉన్న సరే ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు స్థానికులు తరలివస్తారు విదేశాలలో ఉన్నత స్థాయిలో రాణిస్తున్నటువంటి ఈ స్వామి కృప కారణమంటారు ఎన్నారైలు మహిమానత్వం క్షేత్రం గంభీరావుపేట లోని శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలక ఘట్టం వేలాది భక్తులు పాల్గొని రథోత్సవం శనివారం వైభవంగా జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలువురు సర్పంచులతో పాటు, తెలంగాణ జాగృతి నాయకుడు కూర సురేష్, తోపాటు రాధాకృష్ణ శర్మ,తో వివిధ పార్టీల మండల అధ్యక్షులు, దర్శించుకుని స్వామివారి ఆశీర్వాదం పొందారు అనంతరం మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున స్వామివారికి స్వాగతం పలికారు, ఆలయ చైర్మన్ మల్లు వారి నర్సా గౌడ్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవంనికి చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా వివిధ జిల్లాల నుండి హాజరయ్యే భక్తజనానికి ఏ లోటు లేకుండా అన్ని విధాల ఏర్పాటు చేశామని, ప్రజలందరూ స్వామివారిని దర్శించుకుని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు,

అంతేకాకుండా రథోత్సవానికి త్రాగునీరు, అందజేస్తున్న వారందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు, ఈ బ్రహ్మోత్సవాలకు సహకరించిన ఆలయ కమిటీ, ప్రజలకు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు, ఆ శ్రీరాముని ఆశీస్సులు ప్రతి భక్తులకు ఉంటాయని తెలిపారు,

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 04
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.





కొమురవెల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కొమురవెల్లి మండల అధ్యక్షురాలు బుర్గోజు స్వరూప ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు రెండు రోజుల పాటు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ పాల్గొన్నారు రాష్ట్ర మరియు జిల్లా పదాధికారులు పాల్గొనిపలు అంశాలపై మార్గదర్శనం చేశారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై పోరాడాలని కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శశిధర్ రెడ్డి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమా రాణి జిల్లా సీనియర్ నాయకులు బల్లశ్రీనివాస్ బుర్గోజు నాగరాజు నారాయణ కోయడ మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్ పుట్ట కనకయ్య మండల ఉపాధ్యక్షులు మద్దికుంట కరుణాకర్ ఈగ కనకయ్య కోశాధికారి సంపత్ రెడ్డి కొంతం రాజు బాలమణి గారు మల్లికార్జున్ పాండు టౌన్ బూత్ అధ్యక్షులు బిక్షపతి చారి శ్రీనివాస్ చారి సీనియర్ నాయకులు రమణరెడ్డి కిష్టంపేట ఉప సర్పంచ్ పేర్ల శ్రీలత వెంకటేష్ వార్డ్ మెంబర్స్ రవికుమార్ అనిల్ మండల సీనియర్ నాయకులు అనిల్ హరీష్ రాజు బీజేవైఎం అధ్యక్షులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఐ

# దోపిడి దొంగల అరెస్టు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 04
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



తేదీ 29/ 03 /2026 రోజున రాత్రి అందాద 9.30గంటలకు కేసీఆర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ నకు చెందిన బల్ల సదానందం అను వ్యక్తి డబుల్ బెడ్ రూమ్ సమీపంలోని కల్లు కాంపౌండ్ దగ్గర నుండి నడుచుకుంటూ తన ఇంటికి వెళ్తుండగా మధ్యలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కలిసి మద్యం తాగుదామని తీసుకెళ్లి ఎవరూ లేని ప్రదేశంలో తనను చేతులతో కొట్టి తన వద్దనున్న సెల్ ఫోను, 500 రూపాయలు మరియు కాలికి ఉన్న వెండి కడియం ను గుంజుకుని పోయినారని సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నిందితులు అగు అగుల్ల రాజు తండ్రి సత్తయ్య వయసు 44 సంవత్సరంలు, కులం వీరముష్టి, నివాసం డబుల్ బెడ్ రూమ్ కెసిఆర్ నగర్ మరియు సందమైన రాజు, తండ్రి రాములు వయసు 32 సంవత్సరంలు, కులం యాదవ నివాసం డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ నగర్ అను వారిని పట్టుకొని వారి వద్ద నుండి ఫిర్యాదు దారుని యొక్క సెల్ ఫోను మరియు వెండి స్వాధీన పరుచుకుని నిందితులను రిమాండు కు తరలించడం అయినది అని సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.ఉపేందర్ తెలిపారు .

# జోగని రవి ముదిరాజ్ ను పరామర్శించిన నీలం మధు ముదిరాజ్



మేకార్తి దినపత్రిక

ములుగు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోగని రవి ముదిరాజ్ తల్లి ఇటీవల మృతిచెందగా, ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు కాంటెస్ట్ డ్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ శుక్రవారం కొత్తూర్ లో జోగని రవి ముదిరాజ్ ను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన వెంట టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకర బోయిన మహేష్ ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, గణేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సత్యం ముదిరాజ్, శ్రీనివాస్, యాదగిరి, గణేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రవీంద్రభారతిలో మణి ప్రసాద్ అరంగేట్రం

మేకార్తి దినపత్రిక



దశాబ్దాల తర్వాత హైదరాబాద్‌లో ఒక పురుష విద్యార్థి అరంగేట్రం జరగడం విశేషం. మయూరి డాన్స్ అకాడమీ గురువు వైదేహి సుభాష్ శిష్యుడు మణి ప్రసాద్ అరంగేట్రం ఏప్రిల్ 4 శనివారం సాయంత్రం 5:30 గంటలకు ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్ర భారతి లో జరుగుతుంది.మణి ప్రసాద్ తొమ్మిది సంవత్సరాల వయసులో నాట్య సాధన ప్రారంభించి, గత 14 సంవత్సరాలుగా క్రమశిక్షణతో అభ్యసిస్తూ ఈ అరంగేట్రం అనే ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారు. గురువు వైదేహి సుభాష్ మార్గదర్శకత్వంలో సంప్రదాయ మార్గం ప్రకారం పుష్పాంజలి నుండి తిల్లానా వరకు వివిధ నృత్యాంశాలు ప్రదర్శించనున్నారు.ప్రదర్శనలో ముఖ్య ఆకర్షణగా లతాంగి రాగంలో "కొంజుం చడంగై" వర్ణం ఉంటుంది. ఇందులో పరమేశ్వరుని మహిమ, హాలాహల విషాన్ని గ్రహించి లోకాలను రక్షించిన నీలకంఠుడి తత్త్వం, అలాగే పంచభూతాల వైభవం భావప్రధానంగా ఆవిష్కరించబడుతుంది.భారతీయ శాస్త్రీయ నాట్యకళల పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ అరుదైన కార్యక్రమానికి కళాభిమానులు విచ్చేసి ఆశీర్వదించవలసిందిగా నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు.

# సీనియర్ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఐన బండి రమేష్

మేకార్తి దినపత్రిక





పార్టీ తల్లి లాంటిదని పార్టీ కంటే వేరే ఎవరు ఎక్కువ కాదని పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తే వ్యక్తిగత అభివృద్ధి కూడా సాధ్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కూకట్పల్లి నియోజకవర్గం నుంచి స్థాయిలో వివిధ స్థాయిలో పదవులు పొందిన 11 మంది నాయకులతో పాటు వివిధ పదవుల్లో ఉన్న సీనియర్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన శుక్రవారం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. వారిని శాలువాలతో సన్మానించి అభినందించారు వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లా పార్టీ పదవుల్లో నియామకం కోసం నియోజకవర్గంలో కులాలు, మతాలు, సీనియారిటీ సిన్సియారిటీ హానెస్టీ వంటి ఎన్నో గుణగణాలను పరిగణలోకి తీసుకొని పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. పార్టీ తీవ్రకష్టకాలంలో ఉన్నప్పుడు కూడా పార్టీని విడవకుండా పార్టీ కోసం కష్టపడి నాటి అధికార పక్షాన ఎదిరించి నిలబడి కేసులను తట్టుకొని పోరాటం చేసిన వారిని పార్టీ తప్పకుండా గుర్తుపెట్టుకుంటుందన్నారు. పదవులు పొందిన వారు సైతం భవిష్యత్తు లో పార్టీ కోసం సైనికుల మాదిరి కష్టపడి పని చేయాలని సూచించారు .ఇదే తరహాలో మన నాయకుల పనితీరు కొనసాగితే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని డివిజన్లను పార్టీ గెలిచి తీరుతుంది అన్నారు పార్టీ ఉపాధ్యక్షుడిగా నియోజకవర్గ ఇన్చార్జిగా అందర్నీ సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి కనుము ఎల్లప్పుడూ ముందుంటానని అందరికీ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

# 6 గ్యారంటీలు అమలు చేయని రేవంత్ రెడ్డి కేరళం కు గ్యారంటీ అనడం విడ్డూరం

- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద్ రావు



మేకార్తి దినపత్రిక
రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ లను అమలు చేయని రేవంత్ రెడ్డి కేరళం కు నేను గ్యారెంటీ అనడం విడ్డూరమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పర ప్రసాద రావు మాట్లాడుతూ ప్రస్తుతం కేరళం రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుంటే, పరిస్థితులు చూస్తుంటే అవి తెలంగాణలో జరుగుతున్నట్లుగా అనిపిస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ప్రజల సమస్యలు, అభివృద్ధి గురించి మాట్లాడాల్సింది పోయి, ఇక్కడ అమలు చేయని గ్యారెంటీ లను అమలు చేసినట్లుగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. పత్రికల్లో భారీ ప్రకటనలు ఇస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు.తెలంగాణలో కమ్యూనిస్టు లతో పొత్తు పెట్టుకుని వారిని గొప్పగా చూపిస్తున్న కాంగ్రెస్, కేరళం లో మాత్రం వారిపై తీవ్ర విమర్శలు చేస్తోంది. ఇటీవల ఖమ్మం సభలో కమ్యూనిస్టుల పోరాటాల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని, వారి ప్రభావంతోనే పథకాలు అమలు చేస్తున్నామని చెప్పి కండువాలు కప్పుకున్న రేవంత్ రెడ్డి.. కేరళంకు వెళ్ళాక పినరయి విజయన్, మోదీ ఒక్కటేనని మతిభ్రమించినట్లు మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం. ఒకే పార్టీ రెండు రాష్ట్రాల్లో రెండు రకాలుగా మాట్లాడటం ప్రజలను మోసం చేయడమే.కాంగ్రెస్ జాతీయ నేతలు కేరళంలో ఉన్నా, రేవంత్ రెడ్డి మాత్రం తానే "కేరళం కు గ్యారంటీ" అని చెప్పడం విచిత్రంగా ఉంది.
గతంలో కర్ణాటక నేతలు వచ్చి తెలంగాణలో అమలుకు నోచుకోని గ్యారెంటీలు, హామీలతో మభ్యపెట్టి.. అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీశారు. ఇప్పుడు తెలంగాణ నుంచి నిధులు తరలించి బీహార్, కేరళం ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడమే.తెలంగాణలో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500, "చేయూత" కింద రూ.4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎవరికీ ఇవ్వలేదు. నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలు, వడ్లకు బోనస్ వంటి హామీలన్నీ గాలికి వదిలేశారు. పెన్షన్లు పెంచకపోగా, సకాలంలో పెన్షన్లు ఇవ్వకపోవడంతో వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. తెలంగాణలో అమలు చేయని హామీల నే ఇప్పుడు కేరళలో ప్రకటిస్తూ అక్కడి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు."కరప్షన్ ఈజ్ కాంగ్రెస్ – కాంగ్రెస్ ఈజ్ కరప్షన్". కాలేశ్వరం లో అవినీతి అన్నవారు ఇప్పుడు మూసీ ప్రాజెక్టును కమిషన్ల కోసం వాడుకుంటున్నారు. 40% కమిషన్ల పాలన సాగిస్తూ, హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలుస్తూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం "గడ్డపార సర్కారు"గా మారింది. తెలంగాణ ప్రజల సొమ్మును పార్టీ ఫండింగ్ కోసం ఢిల్లీకి తరలిస్తున్నారు.రేవంత్ రెడ్డి స్వయంగా "ముస్లిం ఈజ్ కాంగ్రెస్, కాంగ్రెస్ ఈజ్ ముస్లిం" అన్నారు. కేరళం లో ముస్లిం లీగ్ వంటి మత ఆధారిత పార్టీలతో కలిసి పోటీ చేస్తూ అదే నిరూపిస్తున్నారు. తెలంగాణలో అర్బన్ నక్సల్స్ ప్రభావంతో పాలన సాగిస్తూ, ప్రజలను మోసం చేసి ఓట్లు పొందారు.రేవంత్ రెడ్డి పాలనలోని మోసాలు, అవినీతి, కబ్జా రాజకీయాలను చూడాలంటే కేరళం ప్రజలు తెలంగాణకు రావాలి. ఇక్కడి వాస్తవ పరిస్థితులను చూసి జాగ్రత్త పడాలి. బిజెపికి స్పష్టమైన జాతీయ సిద్ధాంతం ఉంది, కానీ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం లేని, కుట్రలతో నిండిన పార్టీ అని అన్నారు.

# పోతుగంటి క్రాంతి చిన్నకర్మలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామంలో ములకలపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి చిన్నకర్మలో పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో బుచ్చిబాబు, పోతుగంటి లక్ష్మణ్, సోయం చిన్నారి, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆహారాన్ని అందించి వినియోగదారుల మన్ననలను పొందాలి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- చర్లపల్లిలో శ్రీరామ్ ఫుడ్స్ అండ్ రెస్టారెంట్ ఘనంగా ప్రారంభం





మేకార్తి దినపత్రిక
వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించి మన్ననలను పొందాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సెంట్రల్ జైల్ సమీపంలో శ్రీరామ్ ఫుడ్స్ అండ్ రెస్టారెంట్ ను మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, కొత్త రామారావు పజ్జూరి పావని రెడ్డి, పొన్నాల దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై ఆధారపడకుండా సొంత నిధులతో ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్న శ్రీరామ్ బేకర్స్ స్వీట్స్ ఫుడ్స్ రెస్టారెంట్ అధినేత కట్కూరి సుధా విజయ్ కుమార్ రెడ్డి లను ఈ సందర్భంగా అభినందించారు. మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ వ్యాపారంలో నాణ్యత, విశ్వాసం, వినియోగదారుల సంతృప్తి ఎంతో ముఖ్యమని తెలిపారు. మంచి ఆహారం, శుభ్రత, సరైన ధరలు ఉంటేనే వ్యాపారం దీర్ఘకాలం విజయవంతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత గణేష్ రెడ్డి, సాయి జెన్ శేఖర్, బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, మురళి పంతులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె. సీతారాం రెడ్డి, చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, కీసర శ్రీ రామలింగేశ్వర దేవస్థానం చైర్మన్ తటాకం వెంకటేష్, సర్కిల్ ఇన్ స్పెక్టర్లు భాస్కర్ రెడ్డి (కుషాయిగూడ), ఆర్కపల్లి ఆంజనేయులు (కీసర), సుధాకర్ (చర్లపల్లి) తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు విజయ్ కుమార్ రెడ్డికి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ ప్రతిమను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త రెస్టారెంట్ ద్వారా స్థానికులకు మంచి నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన : ఎమ్మెల్యే జారే





మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండలానికి చెందిన 34 మంది అనారోగ్య లబ్ధిదారులకు మొత్తం రూ.10,56,000 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనారోగ్యంతో ఎవరైనా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే లక్ష్యంతో అత్యవసర సర్జరీలు కూడా రూ.30 లక్షల వరకు పూర్తిగా ఉచితంగా చేయించే అవకాశం తన ద్వారా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వాసం రాణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, ఎర్రా వసంతరావు, వాసం శ్రీనివాసరావు, పగడాల రాంబాబు, సర్పంచులు మోకాళ్ళ గురుమూర్తి, పగడాల రమాదేవి, గుజ్జుల శ్రీనివాసరావు, కూరం అర్జున్ రావు, బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి జంగారెడ్డి, నరసింహ ప్రయత్నం

- అబ్దుల్లాపూర్ మెట్టు ఎమ్మార్వో కి వాట్సాప్ ద్వారా కంప్లీట్ ఇవ్వడంతో వెలుగులోకి భూమి కబ్జా..
- మునుగునూరు గ్రామ సర్వేనెంబర్ 35 పక్కన ఉన్న ప్రభుత్వ సర్వే నెంబర్ 38లో కొంత భూమిని కబ్జా..



అబ్దుల్లాపూర్మెట్, ఏప్రిల్ మేకార్తి దినపత్రిక
రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలంలోని జిహెచ్ఎంసి, ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ వార్డు పరిధిలోని మునుగునూరు గ్రామ సర్వేనెంబర్ 35 పక్కన ఉన్న ప్రభుత్వ సర్వే నెంబర్ 38లో గల కొంత భూమిని తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి, 35ఇ అని గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ పాస్బుక్కును సాకుగా చూపించి 2025లో వనస్థలిపురం సబ్ రిజిస్టర్ ను మేనేజ్ చేసుకుని సర్వే నంబర్ 35 పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో రిజిస్ట్రేషన్ చేసి తొర్రూరుకు చెందిన నల్లబోలు జంగారెడ్డి అనే వ్యక్తి బొల్గురి నర్సింహకు 300 గజాల స్థలం, 90 గజాలుగా చూపించుకుంటూ గతంలో లేవట్లో 36 గుంటలు ఉన్న భూమిని 17 ప్లాటుగా ఏర్పాటు చేసి జంగారెడ్డి అనే వ్యక్తి కొత్తగా లేఅవుట్ చేసి 18, 19 ప్లాటుగా చూపించుకుంటూ పాత లే అవుట్ లో 19 ప్లాట్లుగా దిద్ది అధికారులను తప్పుదోవ పట్టించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాల నకిలీ పత్రాలు చూపిస్తూ ఆగస్టు 2025లో రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి జంగారెడ్డి, నరసింహ చూస్తున్నారన్నారు. ఇట్టి విషయంపై స్థానికులు ఏప్రిల్ రెండవ తేదీన అబ్దుల్లాపూర్ మెట్టు ఎమ్మార్వో కి వాట్సాప్ ద్వారా కంప్లీట్ ఇవ్వడంతో సంబంధిత అధికారులను పంపించి ఇక్కడ పర్యవేక్షణ చేసి వెంటనే జంగారెడ్డికి ఫోన్ చేయడంతో ఈ మట్టిదిబ్బలు నేనే వేసినాను అని ఒప్పుకున్నాడు. నువ్వు ప్రభుత్వ భూమిలో ఎలా మట్టిదిబ్బలేస్తావని చెప్పి అధికారులు నిలదీయగా నేను రేపు మధ్యాహ్నం కల్లా ఈ మట్టిని తొలగిస్తా అని చెప్పి హామీ ఇచ్చాడు. జంగారెడ్డి చెప్పినట్టుగా చెప్పే మళ్లీ గురువారం రాత్రి శుక్రవారం తెల్లవారు జామున రెండు మూడు గంటల ప్రాంతంలో మరీ 10 లారీల మట్టిదిబ్బలను పోయించి వెళ్లడం జరిగింది. ఈ విషయం స్థానిక ప్రజలు సిపిఎం నాయకుల దృష్టికి తీసుకురాగా వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న సిపిఎం బృందం అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలని స్థానిక ప్రజలతో కలిసి ఆందోళన చేయడం జరిగింది. అనంతరం స్థానిక కాలనీ అసోసియేషన్ నాయకులు హయత్నగర్ పోలీస్ స్టేషన్ లో అక్రమార్కులపై కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కావున వెంటనే రెవెన్యూ అధికారులు తక్షణమే పరిశీలించి అతనిపై తగు చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు, వెంకటేశ్వర కాలనీ వాసులు రెవెన్యూ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి. కిషన్, సిపిఎం మున్సిపల్ కమిటీ సభ్యులు ఎం. సత్యనారాయణ, పి.శ్రీనివాసులు, వెంకటేశ్వర కాలనీ అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి, సాయి గౌడ్, కోశాధికారి కె.ఆంజనేయులు, కమిటీ సభ్యులు ఎం. బాలు నాయక్, ప్రదీప్, సైదులు, రవి, లింగారెడ్డి, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి లో ఘనంగా గుడ్ ఫ్రైడే ఆధ్యాత్మిక కార్యక్రమం



మేకార్తి దినపత్రిక
కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఈరోజు 3.4.26 శుక్రవారం నాడు గుడ్ ఫ్రైడే సందర్భంగా ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్స్ లో పరలోనేస్తం చర్చి వారు ఆధ్యాత్మిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. రేవ్. ఇసాక్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ఎమ్మెల్యే కి ఆశీర్వాదాలు అందించారు.అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ,"యేసుక్రీస్తు తన ప్రాణాలను ఒక వర్గం కోసం కాదు, సమస్త మానవజాతి కోసం అర్పించారు. ఆయన ప్రేమ, త్యాగం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకం" అని పేర్కొన్నారు.అలాగే సమాజంలో ప్రేమ, ఐక్యత, సేవ భావనలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

# జిల్లాలో జనగణన పనులు సమగ్రంగా చేపట్టాలి కలెక్టర్ అంకిత్

మేకార్తి దినపత్రిక
జిల్లాలో జాతీయ జనగణన కార్యక్రమాన్ని సమగ్రంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి ఇంటిని కవర్ చేస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన డేటా సేకరణ జరగాలని ఆయన అన్నారు .జాతీయ జనగణన కార్యక్రమం భాగంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు మూడు రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించబడగా, ఫీల్డ్ స్థాయిలో పని చేసే సిబ్బందికి అవసరమైన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్స్‌గా ఎన్. శివరామకృష్ణ, డాక్టర్ పి. సుస్మిత రజిని పాల్గొని, మొత్తం 34 మంది ఫీల్డ్ ట్రైనీస్‌కు జనగణన నిర్వహణ విధానం, హౌస్ సెన్సెస్, డేటా సేకరణలో



పాటించాల్సిన జాగ్రత్తలు, డిజిటల్ పద్ధతుల వినియోగం తదితర అంశాలపై విపులంగా శిక్షణ అందించారు.శిక్షణలో భాగంగా మూడవ రోజు పాలకోయ తండా ప్రాంతంలో ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. ఫీల్డ్ ట్రైనీస్‌ను అవుట్ ఫీల్డ్‌కు తీసుకెళ్లి, ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మొదటి ఇంటిలో హౌస్ సెన్సెస్ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ సమక్షంలో నిర్వహించారు. ఈ డెమో ద్వారా ఫీల్డ్ ట్రైనీస్‌కు ప్రత్యక్ష అనుభవం లభించింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో సేకరించే సమాచారం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు ఎంతో కీలకమని అన్నారు . అందువల్ల ప్రతి వివరాన్ని శ్రద్ధగా నమోదు చేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సమాచారం అందిస్తూ డేటా సేకరణ చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెన్సెస్ జిల్లా అధికార సిబ్బంది, సి.పి.ఓ. సంజీవరావు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమం కొనసాగింది.

# హన్మకొండ జిల్లా కాంగ్రెస్ మెడికల్ వింగ్ చైర్మన్‌గా డా.పి.శ్రవణ్ కుమార్

**– డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మేకార్తి దినపత్రిక
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్, మెడికల్ ట హెల్త్ వింగ్ హన్మకొండ జిల్లా చైర్మన్‌గా డా.పి.శ్రవణ్ కుమార్ నియమితులయ్యారు. రాష్ట్ర చైర్మన్ డా. ఎం.రాజీవ్ ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా డా.శ్రవణ్ కుమార్ శుక్రవారం



హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.తమపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వైద్య విభాగం ద్వారా పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని డాక్టర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,డాక్టర్లు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించండి

**– తిమ్మాపూర్ రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి కమిటీ.**

మేకార్తి దినపత్రిక
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం, ఆర్ టీ సి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం, అంబేద్కర్ విగ్రహాలకున్నటువంటి ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల రాజకీయ, ప్రజాసంఘాల జెఏసి సభ్యులు డిమాండ్ చేశారు. జేఏసీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న నేతలు మాట్లాడుతూగత మూడేళ్లుగా ముసుగులతో ఉండటం వల్ల ప్రజాస్వామ్య వాదులకు చాలా అవమానం జరుగుతుందని అన్నారు. ఈనెల 5 న మాజీ ఉప ప్రధాని స్వర్గీయ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో నిర్వహించే ఉత్సవాలకు మండలం లోని అంబేద్కర్ వాదులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బహుజన నాయకులు ప్రతీ ఒక్కరూ హాజరుకావాలని కోరారు. విగ్రహాల ముసుగుల తొలగించే విషయం లో ఒక కార్యాచరణ రూపొందించుకుందామని జెఏసి సభ్యులు మాతంగి శంకర్,సుగుర్తి జగదీశ్వరాచారి, వంతడుపుల సంపత్, కనకం రాములు పేర్కొన్నారు.ఈ సమావేశం లో సముద్రాల లక్ష్మణ్,కొయ్యడ మురళి,హరీష్,ఎల్కపల్లి లక్ష్మణ్, పొన్నాల చిరంజీవి, జె. ప్రణయ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ గా సముద్రాల లక్ష్మణ్ నియామకం...తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం (1033) కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన సముద్రాల లక్ష్మణ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు జెబి రావు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.ఉన్నత చదువులు చదువుకున్న లక్ష్మణ్ అంబేద్కర్ భావజాలాన్ని గ్రామాల్లో ప్రచారం చేయడం



లో ముందంజలో ఉన్నాడని గుర్తించిన రాష్ట్ర నాయకత్వం ఈ భాద్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంను అనుసరించి భారత దేశ పరిపాలన జరుతుందని కావున ఎక్కడ కూడా ప్రజలు అసమానతలకు గురికావద్దనే విషయాన్ని ప్రజలకు తెలిసేలా అవగాహన చేయాల్సిన భాద్యత తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులపై ఆదారపడి ఉన్నదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ సందర్బంగా సంఘం గౌరవ అధ్యక్షులు కనకం రాములు అభినందనలు తెలిపారు.

# చల్లా దంపతుల పెళ్లిరోజు వేడుకలు

**– ప్రత్యేక పూజలు చేసిన గంట కళావతి**

మేకార్తి దినపత్రిక



పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా శుక్రవారం పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ 12వ వార్డు కాంటెస్టెంట్ కౌన్సిలర్ గంట కళావతి ఆధ్వర్యంలో మహిళా నాయకులు పాల్గొని పూజలు చేశారు.ఈ సందర్భంగా గంట కళావతి మాట్లాడుతూ చల్లా జ్యోతి ధర్మారెడ్డి దంపతులు ఇలాగే మరెన్నో పెళ్లిరోజు వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకులు గుడెలి రజిత, బండి శ్రావణి, ఎండి షాహిన్, అంబీరు ఉమా, జరీనా, వడ్డేపల్లి రాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాల ప్రారంభం

మేకార్తి దినపత్రిక
జహీరాబాద్:తెలంగాణ మైనార్టీ గురుకుల విద్యా సంస్థల ఆధ్వర్యంలో 2026–27 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రవేశాల్లో అన్ని వర్గాల (మైనార్టీ మరియు నాన్–మైనార్టీ) విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు గురుకుల బాధ్యులు తెలిపారు.**ముఖ్య సమాచారం:** ఐదవ తరగతి ట ఇంటర్ మొదటి సంవత్సరం: అన్ని వర్గాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.6, 7, 8



తరగతులు: ఖాళీలు ఉన్న చోట కేవలం మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు మాత్రమే ప్రవేశం కల్పించబడుతుంది.ప్రాంతాలు: అల్గోల్ మరియు బుచ్చి నెల్లి పరిధిలోని పాఠశాలల్లో ప్రస్తుతం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతోంది.ప్రభుత్వం ఈ గురుకులాల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచితంగా ఉన్నత స్థాయి విద్యను అందిస్తోంది. అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ చక్కని అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తును బాగుచేసుకోవాలని పాఠశాల సంబంధిత అధికారులు కోరారు.

# బిల్డింగ్ పైనుంచి పడి పెయింటర్ మృతి

మేకార్తి దినపత్రిక
హౌసింగ్ బోర్డ్ కాలనీలో పెయింటింగ్ వేస్తూ జనార్దన్ నాయక్ (40) అనే కార్మికుడు ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందాడు. స్థానికులు 108కి సమాచారం అందించగా, సిబ్బంది 30 నిమిషాల పాటు సీపీఆర్



చేసినా ఫలితం లేకపోయింది. ఈ ప్రమాదంతో తోటి కార్మికులు, కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం

**– మెడికల్ జేఏసీ ఆధ్వర్యంలో 12వ రోజు నిరసన**

మేకార్తి దినపత్రిక
హుజురాబాద్ లో చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా అఖిలపక్ష జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనలు 12వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ప్రైవేట్ ఆసుపత్రులు, ఆర్ఎంపీలు, మెడికల్ షాపుల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో నిరసనలో పాల్గొన్నారు.డంపింగ్ యార్డ్ ఏర్పాటును తక్షణమే రద్దు చేయాలని మెడికల్ జేఏసీ డిమాండ్ చేసింది. ఈ ప్రాజెక్ట్ వల్ల వాయు, జల కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు.డంపింగ్ యార్డ్ కారణంగా భవిష్యత్తులో వ్యాధులు విస్తరించే అవకాశముందని, పట్టణ ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని జేఏసీ నాయకులు కొండల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రత్నం, రామారావు, వెంకట్రావు, సమ్మయ్య, పాపిరెడ్డి



తదితరులు డిమాండ్ చేశారు.

# శుభకార్యంలో పాల్గొన్న సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు

మేకార్తి దినపత్రిక



ఝరాసంగం మండలం ఇదులపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ శంకర్ పటేల్ గృహము లో జరిగిన శు భకార్యం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బోపన్ పల్లి సర్పంచ్, అమృత్ ఉప సర్పంచ్ రాములు, మండల మైనార్టీ అధ్యక్షుడు షకీల్ తదితరులు హాజరయ్యారు.?ఈ సందర్భంగా వారు , శంకర్ పటేల్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్తులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అచ్చంపేట పట్టణంలో కొత్త రేషన్ షాపులు ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే

**– ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందుబాటులో ఉండాలనేదే ముఖ్య ఉద్దేశం**



మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని పలు కాలనీలలో నూతనంగా ఏర్పాటు చేసిన దుకాణాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారునికి అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ప్రతి కాలనీలో నూతన రేషన్ షాప్ ని ప్రారంభించామని తెలిపారు. రిబ్బన్ కట్ చేసి చౌక ధరల దుకాణాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఎండాకాలం కారణంగా మూడు నెలల రేషన్ ఒకేసారి ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తో పాటు అచ్చంపేట ఎమ్మార్వో సైదులు, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రామనాథం, అచ్చంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుంజేడు అభయారణ్యంలో జంతువుల ఫోటోలు ఆర్ట్ తీస్తున్న తోటి పాత్రికేయ మిత్రుని ఎంకరేజ్ చేసిన, నర్సంపేట రిపోర్టర్స్

మేకార్తి దినపత్రిక
వరంగల్ జిల్లా పాకాల అభయారణ్యం గూడూరు రేంజ్ డివిజన్లో గుంజేడు వద్ద అభయ అరణ్యంలో రోడ్డు ప్రక్కన ఉన్న స్థూపాలపై అడవి జంతువుల ఫోటోలను తీస్తున్న కొత్తగూడ నవ తెలంగాణ రిపోర్టర్ తాటి సుదర్శన్ గీసిన...చిరుత, దుప్పి చిత్రాల



ఫోటోలు చూసి ఆయనను అభినందించిన సీనియర్ పాత్రికేయులు మన్యం వీరేందర్ రెడ్డి,కూససుదర్శన్,గూడపు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com